క్లుప్తంగా

కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం


రాజశేఖర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్‌కు ఎస్పీ మహేశ్ బి గీతే ప్రశంసాపత్రం అందజేశారు. సైబర్ నేరాల నియంత్రణలో అవగాహన కల్పిస్తున్న రాజశేఖర్‌ను ఎస్పీ అభినందించారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



కోనరావుపేట: మండలంలోని ధర్మారం ఉన్నత పాఠశాలలో బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండలశాఖ అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం మొదటి బహుమతిలో సాయివినయ్ (ప్రథమ), సాత్విక్ (ద్వితీయ) బహుమతి గెలుపొందారు. వ్యాసరచన పోటీల్లో తేజస్విని (ప్రథమ), మహతి (ద్వితీయ) బహుమతులు సాధించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్ గౌడ్, సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ వేముల వైశాలి, తీగల రవీందర్ గౌడ్, చీకటి మధు, తీగల జయశ్రీ, కార్తీక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: బీజేపీ మహిళా మండల మోర్చా ఆధ్వర్యంలో విజ్ఞాన్‌స్కూల్‌లో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 20 మంది విద్యార్థులు పాల్గొని ఆపరేషన్ సిందూర్, స్వచ్ఛభారత్, పహెల్గాం దాడిని వివరిస్తూ చిత్రాలు గీశారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ, గంభీరావుపేట మండల అధ్యక్షురాలు జమున, జిల్లా కార్యదర్శి రజిత, బూత్ అధ్యక్షురాలు స్వరూప, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా నిర్మించాలి


లక్ష్మీపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లు పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

తంగళ్లపల్లి: మండలంలోని లక్ష్మీపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలను తనిఖీచేసి త్వరగా పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఏఎంసీ డైరెక్టర్ ఆరెపల్లి బాలు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో భీమా జయశీల పేర్కొన్నారు. తడగొండలో అంగన్వాడీ కేంద్రం, పాఠశాల వంటగది, పారిశుధ్యాన్ని గురువారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సుమలత, మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కారోబార్‌బాబు తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ముస్తాబాద్: వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌హెచ్‌ఎం డాక్టర్ రాజ అన్నారు. మద్దికుంట ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. రాష్ట్ర వైద్యబృందం ఉపకేంద్రాన్ని సందర్శించింది. మైనార్టీ హెల్త్ కుటుంబ సంక్షేమం ద్వారా రాష్ట్రంలో రోగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్నట్లు త తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మనీష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ గీతాంజలి, నాగరాజు, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్వోలతో సమావేశం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో బీఎల్వోలతో మండలస్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడు తూ ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలని, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, మార్పులు చే ర్పులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమలో ఆర్ఐ దినేష్, అంగన్వాడీ టీచర్లు(బీఎల్వోలు), గ్రామపాలన అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంపు

తంగళ్లపల్లి: లక్ష్మీపూర్‌లో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఎన్ఎస్ క్యాంపు గురువారంతో ముగిసింది. ముగింపు సమావేశానికి ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ, ఎంఈవో బూక్య రాజు హాజరయ్యారు. ప్రిన్సిపాల్ జయ, ఏఎంసీ డైరెక్టర్ బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అదుపుతప్పితే అంతే!

- బోయినపల్లి – కొదురుపాక రోడ్డులో ప్రమాదకరంగా లోలెవల్ కల్వర్టు
- ఇటీవల కల్వర్టు కిందపడిన గ్రానైట్ లారీ
- వంతెనపై భయంగా ప్రయాణం
- హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి



బోయినపల్లి - కొదురుపాక వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా లో లెవల్ కల్వర్టు

బోయినపల్లి: బోయినపల్లి మండలకేంద్రం నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో లో లెవల్ కల్వర్టు ప్రమాదకరంగా మారింది. రెండేళ్ల క్రితం కల్వర్టు పూర్తిగా శిథిలం కావడంతో వరద ప్రవాహం పోయేలా నూతనంగా పైపులు వేసి తాత్కాలికంగా కల్వర్టు నిర్మించారు. కల్వర్టుకు ఇరువైపులా ఎలాంటి రక్షణగోడలు లేకపోవడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. గత ఆగస్టు 21న గ్రానైట్ లారీ అదుపు తప్పి కల్వర్టు కింద వాగులో పడింది. ఆ సమయంలో గ్రానైట్ లారీలో బండరాయి లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. 1970లో సుమారు వంద మీటర్ల మేర కల్వర్టు నిర్మించారు. ఏడేళ్లక్రితం రూ.10 కోట్ల అంచనాలతో బోయిననల్లి నుంచి కొదురుపాక వరకు సుమారు ఏడు కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు వేశారు. కానీ హైలెవల్ బ్రిడ్జి నిర్మించలేదు. డబుల్ రోడ్డు నిర్మాణ సమయంలో హైలెవల్ బ్రిడ్జికి అధికారులు అంచనాలు వేస్తే కల్వర్టు పరిస్థితి ఇలా ఉండేది కాదని పలువురు వాపోతున్నారు.

భారీ వాహనాలతో ఇబ్బంది

ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుపై రోజూ భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తాయి. గ్రానైట్, ఇసుక, కంకర తదితర సామగ్రితో వెళ్తున్నాయి. శిథిలమైన కల్వర్టుపై అధికలోడ్‌తో లారీలు, ట్రక్కులు వెళ్తుండటంతో కల్వర్టు చివర్లు శిథిలమయ్యాయి. రెండేళ్ల క్రితం కొదురుపాక మీదుగా సిరిసిల్లకు వెళ్తున్న 25 టన్నుల ఆలుగడ్డ లోడ్‌తో లారీ కల్వర్టు చివరలో దిగబడింది. ఇపుడు కల్వర్టు మొదట్లో గుంతలు పడడంతో మట్టి నేర్పారు.

ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శన

డబుల్ రోడ్డులో సింగిల్ లేన్ కల్వర్టు ప్రమాదకరంగా ఉందని స్థానిక నాయకులు తెలపడంతో రెండు నెలల క్రితం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూలు క్షేత్రస్థాయిలో కల్వర్టును సందర్శించారు. ఎమ్మెల్యే సత్యం ఆదేశాలతో ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో రూ.8 కోట్లతో అంచనాలు రూపొందించి నిధుల మంజూరు ప్రతిపాదనలు పంపినట్లు డీఈఈ వరప్రసాద్ తెలిపారు. త్వరగా నిధులు మంజూరు చేసి వంతెన కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నిధులు మంజూరు చేయాలి



బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో ఉన్న కల్వర్టు పూర్తిగా శిథిలమైంది. హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరగా నిధులు మంజూరు చేయాలి. నెల క్రితం గ్రానైట్ లారీ బోల్తా పడింది. పలుసార్లు ఇక్కడ ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి.

– కన్నం సాగర్, బోయినపల్లి

రక్షణ గోడలు నిర్మించాలి



వర్షం కురిసినప్పుడు కల్వర్టు కింద నీటి ప్రవాహం ఉంటుంది. చీకట్లో ప్రయాణం మరింత ఇబ్బంది కలుగుతుంది. ఎదురుగా వాహనం వస్తే అదుపు తప్పి వాగులో పడే అవకాశం ఉంది. కల్వర్టుకు ఇరువైపులా వెంటనే రక్షణ గోడలు నిర్మించాలి.

– బిల్ల రవి, బోయినపల్లి

భారీ లోడ్‌తో వెళ్తున్నాయి



సింగిల్ లేన్ కల్వర్టుపై నుంచి నిత్యం ఇటు కొదురుపాక వైపు నుంచి అటు గంగాధర వైపు నిత్యం పెద్ద ఎత్తున గ్రానైట్ బండరాయి లారీలు వెళ్తాయి. అధిక బరువుతో లారీలు వెళ్లడంతో కల్వర్టు మరింత ఛిద్రమవుతోంది. త్వరగా హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి.

– కిరణ్, కోరెం, బోయినపల్లి

మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి


ఎల్లారెడ్డిపేట : అల్మాస్‌పూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు సౌమ్య

ఎల్లారెడ్డిపేట: మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారిణి సారియా అంజుమ్, గైనకాలజిస్ట్ సౌమ్య అన్నారు. మండలంలోని అల్మాస్‌పూర్, బండలింగంపల్లి, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లో గురువారం ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించి 263 మందికి పరీక్షలు చేశారు. అల్మాస్‌పూర్‌లో గైనకాలజిస్ట్ సౌమ్య 98 మంది గర్భిణులను పరీక్షించారు. బండలింగంపల్లిలో కంటి వైద్య నిపుణులు రఘు 89 మందికి కంటి పరీక్షలు చేశారు. ఎల్లారెడ్డిపేటలో చర్మవ్యాధి నిపుణురాలు శాశ్విత 76 మందికి పరీక్షలు చేసి అవసమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: కొలనూర్‌లో స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ బాబు, సూపర్ వైజర్ రషీద్, మెర్సీ, ఎంఎల్‌హెచ్‌పీ మధు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని సైకియాట్రిస్ట్ డాక్టర్ సతీశ్ అన్నారు. గూడెం ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం భాగ్య, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సేవలో ప్రభుత్వ విప్


తనయుడు ఆది కార్తీక్‌తో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆది శ్రీనివాస్

వేములవాడ: రాజన్నను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న విప్‌నకు ఈవో రమాదేవి, అర్చకులు స్వాగతం పలికారు. ప్రదక్షిణల అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం ప్రసాదాలు అందించి సత్కరించారు.

మోస్తరు వర్షాలు

సిరిసిల్ల: జిల్లా వ్యాప్తంగా గురువారం మోస్తరు వర్షం కురిసింది. గంభీరావుపేటలో అత్యధికంగా 26.9 మిల్లీమీటర్ల వర్షం పడగా.. సిరిసిల్లలో 23.0, చందుర్తిలో 13.8, రుద్రంగిలో 2.3, వేములవాడ రూరల్‌లో 22.2, బోయినపల్లిలో 14.9, వేములవాడలో 16.6, కోనరావుపేటలో 15.7, వీర్నపల్లిలో 11.0, ఎల్లారెడ్డిపేటలో 1.4, ముస్తాబాద్‌లో 5.4, తంగళ్లపల్లిలో 5.6, ఇల్లంతకుంటలో 11.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా సగటు వర్షపాతం 13.1 మిల్లీమీటర్లుగా నమోదైంది.

పింక్ డే వేడుకలు



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం పింక్ డే (గులాబీ రంగు) దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పింక్ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ.. మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన పెంచడం కోసం పింక్ డే ను నిర్వహించామన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోహరచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో షీటీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. షీటీం సభ్యులు ప్రమీల, వీరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

రుద్రంగి: మండలకేంద్రంలోని కోరుట్ల, వేములవాడ ప్రధాన రహదారి అమరవీరుల స్తూపం చౌరస్తా వద్ద కొందరు అక్రమార్కులు జీపీ బోరును మాయం చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని గురువారం 13వ వార్డు ప్రజలు జీపీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో నటరాజ్, కార్యదర్శి రాందాస్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీరోడ్లు నిర్మించి డ్రైనేజీలు మరిచారని, మరో రెండు చోట్ల ఉన్న బోరుబావులను కూడా మరమ్మతు చేయించి కాలనీలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. ఇక్కడ ఎర్రం నర్సయ్య, నంద్యాడపు మల్లేశం, కోల నరేశ్, చెలుకల లక్ష్మి, లక్కాకుల లలిత, మేక్ల బాలరాజు, బండారి లక్ష్మి, పల్లికొండ రెడ్డి, దరిపెల్లి బుచ్చన్న, ఇప్ప రాజిరెడ్డి, అంజన్న, లక్కాకుల సురేశ్, కాలనీప్రజలు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

● ఘనంగా బతుకమ్మ వేడుకలు



వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ లావణ్య, వైస్ ప్రిన్సిపాల్ సుమలత, స్వప్న, విద్యార్థులు తదితరులున్నారు.

● వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలి

బోయినపల్లి: ప్రభుత్వం వెదురు ఉత్పత్తులను ప్రోత్సహించాలని మండల మేదరి సంఘం నాయకులు కోరారు. గురువారం మండలకేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకలు నిర్వహించారు. వెదురుతో చేసిన వస్తువులతో బస్టాండ్ వరకు ఊరేగింపు నిర్వహించారు. వెదురు మొక్కల పెంపకానికి ఐదెకరాల స్థలం, కుల దైవాల ఆలయాల నిర్మాణానికి 5 గుంటల స్థలం కేటాయించాలని ఎంపీడీవో జయశీలకు వినతిపత్రం అందించారు. మండల గౌరవ అధ్యక్షులు గుల్ల రాజయ్య, అధ్యక్షులు బాలయ్య తదితరులు ఉన్నారు.

● స్వచ్ఛభారత్

వేములవాడరూరల్: మండలంలోని నమిలిగుండుపల్లి, హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ నాయకులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. పాఠశాలలో చెత్తాచెదారం తొలగించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేశంయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో వెంకట్రావుపేటలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు చీకటి మధు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద గురువారం సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు శుభ్రం చేశారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి, నాయకులు చందుపట్ల లక్ష్మారెడ్డి, మద్దుల బుగ్గారెడ్డి, సత్యంరెడ్డి తదితరుఉలు పాల్గొన్నారు.

● పెండింగ్ బిల్లులు చెల్లించండి

ముస్తాబాద్: పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరుతూ వంట కార్మికులు మండల వనరుల కేంద్రంలో అధికారులకు గురువారం వినతిపత్రం అందజేశారు.

● 'మీకోసం పోలీస్'

గంభీరావుపేట: కొత్తపల్లిలో పోలీస్ శాఖ అధికారులు గురువారం రాత్రి 'మీ కోసం పోలీస్' కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ చట్టాలు, కేసులు, సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

● విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట: గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, ప్రముఖ సైకాలజిస్ట్ పున్నం చందర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, అధ్యాపకులున్నారు.

● హిందీ భాషా దినోత్సవం

తంగళ్లపల్లి: ఓబులాపూర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం హెచ్ఎం బండి ఉపేందర్ ఆధ్వర్యంలో హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. హిందీ అవశ్యకతను తెలిపేలా బుర్ర కథ, నృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థులు హారిక, సాత్విక, ఉపాధ్యాయులు జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

● పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

ఇల్లంతకుంట: పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం విడుదల చేయాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షుడు మాన్వాడ శంకర్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో గురువారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ఐరెడ్డి ప్రదీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుర్రం సందీప్‌రెడ్డి, సభ్యులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

● ఇద్దరిపై కేసు

వీర్నపల్లి: లాల్‌సింగ్ తండాకుచెందిన భూక్య మోహన్‌పై గతేడాదిలో కేసు నమోదుకాగా వారెంట్ ఇష్యూ కావడంతో రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు తెలిపారు. అదే తండాకు చెందిన భూక్య మోహన్ పర్మిషన్‌లేకుండా అదనపు ట్రిప్పుతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసునమోదు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై లక్ష్మణ్ పేర్కొన్నారు.

ఫ్లాష్.. ఫ్లాష్..
పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. భయంతో పారిపోతూ ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులో పేకాటస్థావరంపై గురువారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పోలీసులను ముందుగానే పసిగట్టిన ఐదుగురు పారిపోతుండగా, అందులో చాకలి రాజయ్య(28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పేకాట ఆడుతున్న ఏడుగురిలో ఐదుగురు పరారు కాగా, మిగతా ఇద్దరిని సంఘటన స్థలంలోనే పట్టుకొని కేసు నమోదు చేశారు. వారి నుంచి రూ.9,130 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను చూసి భయంతో పారిపోతూ రాజయ్య మరణించినట్లు సమాచారం అందిందని ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల వద్ద విద్యుత్ మెయిన్ లైన్ తీగలు చేతులకు అందుతున్నాయి. పక్కనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భయందోళన చెందుతున్నారు. విద్యుత్ వైర్లు వేలాడడం తమ పరిధి కాదని అది బోర్డువాళ్లకు సంబంధించిందని సెస్ అధికారులు తెలుపుతున్నారు. సెస్ లైన్లపై నుంచి బోర్డుకు చెందిన ఎల్‌టీ లైన్లతో తాము విద్యుత్ తీగలు తొలగించలేకపోతున్నట్లు తెలుపుతున్నారు. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : పృథ్వీధర్ గౌడ్
ఏఈఈ, ఎల్లారెడ్డిపేట: సెల్ 9440814081

దళిత సంఘాల నేతల నిరసన


అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్‌కు జరిగిన అవమానం శోచనీయమని బీసీ, దళిత సంఘాల నేతలు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టి మాట్లాడారు. సెప్టెంబర్ 17న కలెక్టర్ ప్రోటోకాల్ పాటించకుండా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను అవమానపరిచి, అగౌరపరచినందున అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌పై చర్య తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేయగా ఉన్నతాధికారులతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు గడ్డం నరసయ్య, మున్నూరు కాపుసంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము, పద్మశాల సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి వెంకటరమణ, అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవదాసు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాగుల రాములు, ఎస్సీఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, తదితరులు ఉన్నారు.

తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలు


బోయినపల్లి: మాట్లాడుతున్న యూబీఐ తెలంగాణ డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్

బోయినపల్లి: పీఎం సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర ప్రభుత్వ పథకాలతో తక్కువ ప్రీమియం చెల్లించి ఎక్కువ లాభాలు పొందవచ్చని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ డిప్యూటీ జోనల్ హెడ్ అరవింద్‌కుమార్ పేర్కొన్నా రు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో యూ బీఐ బోయినపల్లి శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థాయి జన సురక్ష, ఆర్థిక అక్షరాస్యత, జాగృత వారోత్సవాలు నిర్వహించారు. జన్‌ధన్ ఖాతా తదితర బీమా పథకాలపై అవగాహన కల్పించారు. కరీంనగర్ రీజినల్ హెడ్ అపర్ణరెడ్డి, డిప్యూటీ రీజినల్ హెడ్ సురేశ్ మాట్లాడుతూ ఆర్థిక నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. పథకాలతో లబ్ధి పొందిన తడగొండకు చెందిన ఉయ్యాల తేజస్వికి రూ.2 లక్షలు, కట్ట వీరమ్మకు రూ.2 లక్షలు, కందుల విజ య దుంద్రపల్లికి రూ.32 లక్షల ఇన్సూరెన్స్ చెల్లింపు పత్రాలు అందించారు. ఎంపీడీవో భీమా జయశీల, ఐకేపీ ఏపీఎం జయసుధ, యూ బీఐ బోయినపల్లి శాఖ మేనేజర్ మహేందర్, బ్యాంకుసిబ్బంది పాల్గొన్నారు.


వేములవాడఅర్బన్: రుద్రవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అనుపురంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ అపర్ణరెడ్డి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ప్రాముఖ్యత, జన్‌ధన్ ఖాతాలపై అవగాహన కల్పించారు. పీఎంజేజేబీవై కింద రెండు కుటుంబాలకు రూ.4 లక్షల బీమా చెక్కులు అందజేశారు. హైదరాబాద్ ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్, ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ సప్రభత్, అరవింద్ కుమార్, సురేశ్, మల్లికార్జున్‌రావు, శివ చందన్, లావణ్య తదితరులు ఉన్నార

తంగళ్లపల్లి కార్యదర్శి తీరు వివాదాస్పదం


ఉపసర్పంచ్ కుర్చీలో కూర్చొని సమావేశం నిర్వహిస్తున్న కార్యదర్శి

తంగళ్లపలి: తంగళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి తీరు మరోసారి వివాదాస్పదమైంది. ఎంపీడీవో అనుమతి లేకుండా, స్పెషల్ అధికారులు లేకుండా దుర్గాదేవి మండపాల సమావేశం ఏర్పాటు చేయడం విమర్శలకు దారితీసింది. పండుగలు జరిగితే మండల స్థాయి అధికారులు, ఎస్సై ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి సూచనలు చేస్తుంటారు. కానీ తంగళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి మాత్రం తనకు తానే సాటి అనుకుంటూ సొంత నిర్ణయంతో ఏకంగా తన ఆధ్వర్యంలోనే సమావేశం నిర్వహించి ఆయనకు తోచిన సూచనలు చేసి ఖచ్చితంగా పాటించాలని హుకూం జారీ చేశారు. సమావేశంలో తన చైర్‌లో కాకుండా ఏకంగా ఉపసర్పంచ్ కుర్చీలో కూర్చొని సమావేశం నిర్వహించడం కొసమెరుపు. గత పాలకవర్గంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు ప్రత్యేకంగా చైర్లు ఉండేవి ప్రస్తుతం పాలకవర్గాలు లేకపోవడంతో ఆ చైర్లను కొత్త పాలకవర్గం వచ్చేంత వరకు గౌరవంగా కాపాడాల్సిన బాధ్యత ఉంటుంది. కానీ దాన్ని మరిచి కార్యదర్శి ఆ చైర్‌ను వాడడం పలువురిని విస్మయానికి గురిచేసింది. ఓ జిల్లా అధికారి అండ చూసుకుని ఈ కార్యదర్శి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. సమావేశం గురించి ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణను 'సాక్షి' వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. సమావేశం నిర్వహించాలని తాను ఏ కార్యదర్శిని ఆదేశించలేదని స్పష్టం చేశారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ


గంభీరావుపేట: సైకిళ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట, ముచ్చర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బీజేపీ నాయకులు గురువారం సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేశ్, మాజీ అధ్యక్షుడు గంట అశోక్, రాజేందర్‌రెడ్డి, అనిల్‌రెడిఃఢ్డ, నర్సాగౌడ్, నర్సింలు, నవీన్, నిఖిల్‌రెడ్డి, విగ్నేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలకు ఉంటుందని ఆ పార్టీ సిరిసిల్ల అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి అన్నారు. మండలంలోని గూడెం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు మోదీ కానుకగా మంత్రి సంజయ్ పంపిన సైకిళ్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్, జిల్లెల్ల మల్లేశ్, శ్రీనివాస్‌రావు, కుంట రవి తదితరులు పాల్గొన్నారు.

లాస్యకు నివాళి

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న దేవుని లాస్య అనారోగ్యానికి గురై మృతిచెందగా పాఠశాలలో లాస్య మృతికి సంతాపంగా మౌనం పాటించి నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.